## సింగిల్ పేజీ కథ

# ముందుచూపు

మధ్యాహ్నం మూడున్నర దాటింది. సత్యంగారు ని(ద్రపట్టక ఆరోజు పేపరు మరోసారి చదువు తున్నారు. ఆయన వుద్యోగం లోంచి రిటైరయ్యి ఆరు సంవత్సరాలా తోంది. హాల్లోనే ఆయన పక్కనున్న సోఫాలో జయమ్మగారు నిద్రపోతు న్నారు.



కాలింగ్ బెల్ మోగింది. లేచి వెళ్లి తలుపుతీ శారు సత్యంగారు.

''అమ్మగారున్నారండి బాబయ్యా'' తలమీ దనించి తట్ట దింపుతూ అడిగింది వచ్చిన ఆడ మనిషి. తట్టదింపేందుకు ఆమెతో వచ్చిన కుర్రాడు,సాయం చేశాడు.

అతనికి పాతిక, ముప్ఫై ఏళ్లుంటాయి. ఆడమ నిషికి కూడా ముప్ఫై, ముప్ఫై అయిదేళ్లలోపే వుంటుంది వయసు. ఇద్దర్నీ గుమ్మం బయట నేలమీద చతికిలబడ్డారు.

''అమ్మగారు దేనికి?'' అడిగారు సత్యంగారు.

''నెయ్యి కొంటాను అ(ట్రవన్నారండి యియ్యాల'' అన్నది ఆడమనిషి.

ఇది నా వ్యవహారం కాదనుకుని, ''జయా! లే, ఎవరో నెయ్యి అమ్మ డానికొచ్చారు. గుమ్మంలో కూర్చు న్నారు చూడు'' అంటూ ఆవిడను లేపాడాయన.

''ఔను.. నేనే రమ్మన్నాను. క్రితంసారి తీసుకున్నది కమ్మగానే వుంది కదండీ'' అంటూ గుమ్మం దగ్గరకెళ్లారావిడ.

పేపరు మడిచిపెట్టుకుని పడగ్గదిలోకి నడిచారాయన. మంచం మీద కూర్చుని వార్తలు చదువుకోటం మొదలుపెట్టారు. పేపరు చదువుతున్నా వాళ్ల ముగ్గురి మాటలూ వినిపిస్తూనే వున్నాయి ఆయ నకు.

''ఎంతకిస్తుంటారమ్మా నెయ్యి?'' అడిగింది ఆడమనిషి.

''ముందు చూడనీ, ఎలా వుందో'' జయమ్మ గారడిగారు. వాసన బాగానే వుందని, అర కిలో తూకం వెయ్యమని చెప్పిందావిడ.

''గాలికి దుమ్ము రేగి నెయ్యిలో పడుతుందమ్మ గారూ బయట, లోన హాల్లో కేరేజీ యిప్పి తూసి య్యమంటారా?'' అడిగాడు, కూడా వచ్చిన కుర్రాడు.

''రండి. ఈ వారగా కూర్చోండి'' హాల్లో చోటు చూపిస్తూ పిలిచారు జయమ్మగారు.

యిద్దరూ లోపలికొచ్చారు, తట్ట సాయం పట్టుకుంటూ.

''సొంతిల్లేనామ్మా మీది'' అడిగాడా కుర్రాడు.

''ఆ..మాదే'' చెప్పిందావిడ.

''పెద్దిల్లే లాగుంది. వాటాలు ఏసి అద్దెలకిచ్చా రామ్మా'' మళ్లీ అడిగాడతను.

''లేదు. అద్దెలకివ్వడం అయ్యగారికి యిష్టం వుండదు. మనకేం లోటని అద్దెలకిచ్చి యిల్లు ఎందుకు పాడు చేసుకోవటం అంటారు''

''మరి మీ యిద్దరే యిల్లంతా వుండడానికి యిసుగనిపించదామ్మా'' ఆ కుర్రాడు అడిగాడు.

కారియరు విప్పబోతూ ఆగిపోయి, ఆ యిద్దరి మాటలూ వింటోంది ఆడమనిషి. అది చూసి, ఆమెతో అన్నారు జయమ్మగారు- ''నువ్వు మూత విప్పవే. నెయ్యి తూద్దుగాని'' అని.

ఇల్లంతా కలియజూస్తున్నాడు ఆ కుర్రాడు. చుట్టూ వున్న విలువయిన వస్తువుల ఖరీదును అంచనా వేస్తున్నట్లుగా వున్నాయి అతని చూపులు. అతనివి మామూలు చూపులు కావని కనిపెట్టారు జయమ్మగారు. ఆవిడ మనసులో ఏదో శంక మొద లయింది. రకరకాల మోసాలు, దొంగతనాల గురించి విన్నదామె. కానీ యిప్పటి పరిస్థితి ఆప దకు దారితీసేదా, కాదా అని తేల్చుకోలేకపోతున్న దామె.

గిన్నెలో నెయ్యి ఒంపి తక్కెట్లో తూస్తోంది ఆడమనిషి.

''మరికొంచెం వెయ్యవే. మరీ బంగారం తూకం వేసినట్లు ఏమిటా తూకం'' జయమ్మ గారు అటు హెచ్చరిస్తూనే, యిటు అతని వాల కాన్ని గమనిస్తున్నారు.

''ఆ ఫుటోలోది ఎవరమ్మా? తమరి అబ్బా యిలూ, అమ్మాయిలూనా?'' టీవీ మీది గ్రూప్ ఫొటోను చూస్తూ అడిగాడా కుర్రాడు.

''అవును. మా అబ్బాయిలు, కోడళ్లు, అమ్మాయిలూ, అల్లుళ్లూ అంతా వున్నారం దులో''

అతనికి సమాధానం చెపుతుండగానే తళుక్కు మంది ఓ ఆలోచన.

అంతే ఇక అతన్ని మాట్లాడనీయకుండా తనే ఫొటోలోని ఒక్కొక్కరినీ చూపిస్తూ చెప్పటం మొదలుపెట్టిందామె.

''ఇదిగో, ఈ చివర నుంచున్నాడు చూడూ... వీడు మా పెద్దబ్బాయి. జాయింట్ కలెక్టరుగా పని చేస్తున్నాడు. ఈవిడ మా కోడలు. మినిష్టరుగారి దగ్గర పీయే. వీడు మా రెండో అబ్బాయి. పోలీసు డిపార్టుమెంటులో సీఐడీ ఉద్యోగం చేస్తున్నాడు. రెండో కోడలు కూడా అదే ఆఫీసులో ఉద్యోగం. మా మూడో అబ్బాయి వీడు. పెళ్లి కాలేదింకా. జిమ్ములో అందరికీ కరాటే, ఫైటింగులూ అవీ నేర్పుతుంటాడు. ఎన్నో ప్రైజులొచ్చాయి వాడికి

కుస్తీ పోటీల్లో, సారు కూడా మిలిట ో పనిచేసి వచ్చారు. అందుకే పిల్లల్ని అందర్నీ బా చదివించి మంచి మంచి ఉద్యోగాల్లో చేర్పించా . ఇక మా తమ్ముడున్నాడు. మన ఎమ్మెల్యేగారు కేష్టప్పగారు న్నారు చూడూ ఆయనకు పీడు ుడిభుజం. పిడెంతంటే ఆయనంత. అందుకే పి లకి, కోడ ళ్లందరికీ యిక్కడే వుద్యోగాలు ి యించాం. అందరం కలిసి ఒకే చోట వుండటాని '

జయమ్మగారు చెపుతున్నది వి టున్నంత సేపూ గిలుకపడలేదా కుర్రాడికి. అ ని ముఖం రంగులు మారిపోవటం గమనిస్తూనే న్నదామె.

నెయ్యి కొన్న డబ్బులిచ్చి, యిద్ద నీ పంపిం చాక, లోపలికొచ్చిన జయమ్మగారిని ి సి పకపక మని నవ్వారు సత్యంగారు. ''ఏం ఢప ఁలు కొట్టా వోయ్ వాడి దగ్గర పిల్లలందరూ పోలీస బూ, కలెక్ట ర్లూనా? నేను మిలిటరీ వాణ్ణా?''

ఆ క్షణంలో ఆయనకా పది నిమి షాలూ ఒక వినోద కార్యక్రమం. ఆమెకు మ త్రం అది 'ముందు ః గ్రత్త చర్య'.

ఇంచుమ ంచు నెలరోజుల తరువాత ఒకరోజు పేపరు ఓ ుస్తున్న సత్యంగారు పెద్ద కేకపెట్టి పిలి చారు జయ మ్మగారిని.

''జయ , ఇటురా. దొంగతనం కేసులో ఈ ఫొటోలు ఓ ాడు. ఎక్కడో చూసినట్లే వుందిగాని, ఎవరో గుర్తు కు రావడం లేదు'' అంటూ . పేపరు తీసుకు చద ారు జయమ్మగారు.

''వృద్ధ ంపతులను గాయపరచి నగదు, నగలు దోపిడీ-''

ఆ మ ుర్రోజు పట్టణంలో జరిగిన దోపిడీ గురించి వి ాలన్నీ రాశాక, ''కన్నవారి రెక్కల కష్టంతో ఉ ్రత విద్యలభ్యసించి, ఆ రెక్కలు వాలి పోయే మలి సంధ్య వేళలో తోడుగా వుండాల్సింది పోయి, వా ు ఒంటరిగా వదిలేసి విదేశాలకు ఎగి రిపోతున్న ిల్లలున్నంతకాలం యిటువంటి దోపి డీలు సాగు ానే వుంటాయి'' అంటూ రాసి, వార్తను ముగ ించారు.

అంతా చదివిన జయమ్మగారు క్షణంపాటు కల వరపడినా, ''చూశారా, ఈరోజుల్లో ఒంటరిగా దొరికిన ముసలి దంపతులను వదలటం లేదు ఈ దోపిడీ ముఠాలు. వీళ్లు మీకు గుర్తురాలేదా? నెయ్యి అమ్ముతూ తిరిగే వాళ్ళు. మన యింటి కొచ్చి కూడా నెయ్యి పోశారు వీళ్లే. మన పిల్లలూ, కోడళ్లూ కూడా విదేశాల్లో వున్నారు. కానీ ఈ యింట్లో అందరం కలిసే వుంటున్నట్లు వాళ్లకి కావాలనే అబద్ధం చెప్పాను. పదిమంది వున్నారను కున్న యింటికి దొంగతనానికి రావడానికి జంకు తారు యిలాంటివాళ్లు. సమయస్ఫూర్తితో యిటు వంటి చిన్న చిన్న జాగ్రత్తలు మనం తీసుకుం టున్నా, దొంగతనం జరిగితే అది మన ఖర్మ''

''నాకన్నా లౌక్యం బాగా తెలిసినదానివి జయా నువ్వు'' అన్నారు సత్యంగారు, ఆమెను మెచ్చుకో లుగా చూస్తూ.

**-బి.వి.వి.ప్రసాద్ (హైదరాబాద్)**

---

ఆఫీసులో నా పని నేను చక కా చేసుకు పోతూ ఓరకంటితో ప్రక్క సెక్షన్‌లో వున్న ఉద యన్ని గమనించాను. కళ్లు మూసుకొని తల పట్టు కొని వున్నాడు. రోజూ చలాకీగా వుండి పనిచేసుకు పోయే ఉదయ్ అలా డల్‌గా వుండేసరి నాకు ఆశ్చ ర్యమేసింది. ఏదో పెద్ద ఉపద్రవంలో ఇరుక్కొని

## అసలు విషయం

వున్నాడనుకున్నాను.

ఉదయ్‌కి మారేజి అయి రెం ు నెలలు అయింది. కొత్త దాంపత్యం. మధ్యా ్నం లంచ్ అవర్‌లో కదిలిచ్చాను. ముందు ''అ ఏం లేదు ఏం లేదు'' అంటూ దాటవేసాడ తర్వాత చెప్పాడు.

నిన్నటిరోజు ఆఫీసు అయిన తర ాత ఉదయ్ ఇంటికెళితే, ఇంట్లో ఉదయ్ భార్యా, ్లి యుద్ధం చేస్తున్నారు. భార్యా, తల్లీ ఒకరి పై ఒక ు ఫిర్యాదు చేసుకున్నారు. తల్లీ, పెళ్లాం మధ నలిగిపో యాడు. అత్తాకోడళ్ల తగువులు ప్ర తి ఇంట్లో వుండే తంతేలే అని ఓదార్చాను ఉదయ్ ని. దేవుడి దయవల్ల మా ఇంట్లో అత్తాకోడళ్ల ోరు లేదు. మా అమ్మా, భార్యా ఒద్దికగా మసులు ుంటారు. ఉదయ్ తల్లి గయ్యాళి రకం అని వి వున్నాను. ఆమె దెయ్యంలా, మా అమ్మ దేవత ా కనపడు తుంది నాకు.

ఆఫీసు నుంచి ఇంటికెళ్లేసరికి, విశ ు, అమ్మా ఇద్దరూ టీవీ చూస్తూ అందులో వచ్చే ార్యక్రమా లపై చర్చించుకుంటున్నారు. భోజ ం అయిన తర్వాత బెడ్ ఎక్కాను. నా భార్య విశాల భోజనం అయిన త ర్వాత ఇల్లు సర్ది బెడ్ రూములోకి వచ్చింది ల గ్గా. ఈరోజు ఆఫీసులో ఉదయ్‌తో జరిగిన నా సంభాషణ చెప్పాను విశాలకు ''వాళ్ల



కంటే నీవు మా అమ్మా బెస్ట్'' అన్నాను ఉదయ్ తల్లీ, భా ర్యనుద్దేశించి. ''అంత కాదులెండి!'' తేలిగ్గా కొ ట్టి పారేసింది.

''మ ్లి కుండమార్పిడి వ్యవహారంతో జరి గింది. మ అన్నా, మీరు మంచి స్నేహితులు కాబట్టి, ఇ ష్టపూర్వకంగా, ఒకరి చెల్లెల్ని, ఒకరు వివాహం చేసుకున్నారు. నన్ను మీరు చేసుకుంటే, మా అన్న మీ చెల్లెల్ని చేసుకున్నాడు. నన్ను ఇక్కడ మీ అమ్మ కష్టపెడితే, అక్కడ మా పుట్టింట్లో వున్న మీ చెల్లెల్ని, మా అమ్మ రాచిరంపాన పెడు తుంది అన్న భయంతో, నన్ను కన్నకూతురిలా చూసుకుంటూ ప్రేమ కురిపిస్తుంది మీ అమ్మ'' అసలు విషయం ఇది అన్నట్లు చెప్పింది విశాల. నేను తెరిచిన నోరు అలాగే వెళ్లబెట్టాను.

**-ఒ.వెంకటేశ్వర్లు (నెల్లూరు)**